యువత వివేకానంద చూపిన మార్గంలో పయనించాలి

- జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 27: యువత వివేకానంద చూపిన మార్గంలో నడువాలని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర అన్నారు. జిల్లా యువజన, క్రీడ లశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా యువజనోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన జానపద నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీవైఎస్ఓ విష్ణుమూర్తిగౌడ్, డీఐఈఓ ఆర్.దస్రూనాయక్, కళాశాల ప్రిన్సిపాల్ ధనమ్మ, ఎం.షీబా పాల్గొన్నారు. సాయంత్రం పోటీల ముగింపులో వివిధ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

మెరుగైన జీవనశైలితోనే పోషకాహారలోపం నివారణ

నీలగిరి : సామాజిక, ఆహారపు అలవాట్లలో మార్పులు, మెరుగైన జీవన శైలితోనే పోషకాహార లోపాన్ని అధిగమించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సీబీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో గర్భిణులు, బాలింతలు, యువతులకు పోషకాహారంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సును ఆయన ప్రారంభించి మాడ్లాడారు. ఈ సదస్సులో పోషకాహార పదార్థాల ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పోషకాహార వంటల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి సక్కుబాయి, పి.వేణుగోపాల్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వర్‌రావు, తల్లీబిడ్డల ఆరోగ్య విభాగం ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ .అరుంధతి, సీడీపీఓ తూముల నిర్మల, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి భూమి పట్టా అందజేత

బాధిత కుటుంబానికి ధ్రువపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 27 : చింతపల్లి మండలం పాలెం తండాకు చెందిన నేనావత్ సూర్యానాయక్ గతేడాది మృత్యువాతపడ్డాడు. అప్పట్లో మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలూనాయక్ ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. తాను ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తూ శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో పత్రాలను అందించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. పర్యాటక పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సిరాజ్‌ఖాన్, మాజీ ఎంపీపీ జాన్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, సెప్టెంబర్27 : గ్రామాల అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పులిపలుపుల, సింగారం గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల అభివృద్ధికి సుశీలమ్మ ఫౌండేషన్ నుంచి రూ.10లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే వెంట డీపీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీపీఓ మురళి, డిప్యూటీ తాసీల్దార్ నేలపట్ల నరేశ్, పీఆర్ ఏఈ సతీశ్‌రెడ్డి, ఇంట్రా ఏఈ మనిదీప్, విద్యుత్ ఏఈ సురేశ్ అధికారులు ఉన్నారు. అనంతరం రోడ్డు పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారికి ఎమ్మెల్యే ధ్రువపత్రాలు అందించారు.

బధిరుల కోసం డిగ్రీలో ప్రత్యేక కోర్సు ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 27: వచ్చే విద్యా సంవత్సరంలో బధిరుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కోర్సు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బధిర విద్యార్థులు తయారు చేసిన హ్యాండ్ క్రాఫ్ట్స్, కళాకృతుల స్టాల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు, వారిలో మరింత నైపుణ్యం పెంచేందుకు రూ.15 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మిర్యాలగూడలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన సందీపారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బైకులు ఢీకొని ఇద్దరు యువకుల దుర్మరణం

మునుగోడు, సెప్టెంబర్ 27 : రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మునుగోడు-చౌల్లేడు రోడ్డుపై శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునుగోడు గ్రామానికి చెందిన రేవెల్లి నాగరాజు(21) బైక్‌పై చౌల్లేడు గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. మర్రిగూడ మండలం నర్సిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కిలికత్తుల ఆంజనేయులు(23), శివన్నగూడెం గ్రామానికి చెందిన బొమ్మగోని నగేశ్‌తో కలిసి బైక్‌పై నల్లగొండ నుంచి మునుగోడు మీదుగా శివన్నగూడెం గ్రామానికి వెళ్తున్నారు. మునుగోడు శివారులో వీరిద్దరి బైకులు వేగంగా ఢీకొన్నాయి. దాంతో తీవ్రంగా గాయపడిన నాగరాజు, ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. బొమ్మగోని నగేశ్‌కు తీవ్రగాయాలు కావడంతో 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతి చెందిన ఇద్దరు యువకులు ట్రాక్టర్ డ్రైవర్లుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ దవాఖానకు తరలించామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ENRICH CHRISTIAN COLLEGE OF EDUCATION
Recognized by NCTE Affiliated to Mahatma Gandhi Unversity Permitted by Govt T.S.
Marriguda (Vill & Mdl), Nalgonda Dist - 508245 - (TS)
Applications are invited for the 25% **"B" Category B.Ed** Management Seats from the eligible candidates with or without **Ed-CET 2024**

Mathematics	Physical Science & Biological Science	Social Sciences & English
06	08	11

The applications Should reach to The College office on are before **09-10-2024.** Contact no: 9550914141, 7893398384, 7702253070
Sd/- PRINCIPAL

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

BUSINESS OFFER
★పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

ఇల్లు అమ్మబడును
సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర॥ సెల్:9490637036.
NLG-

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777638

ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన లక్ష్మణ్ బాపూజీ

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


గట్టుప్పల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మిర్యాలగూడ : బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి


నల్లగొండ : బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, నాయకులు

గట్టుప్పల్, సెప్టెంబర్ 27 : ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ రాములు, ఎంఈఓ అమృతాదేవి, మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, నామిని గోపాల్, మాజీ ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఇడెం రోజా, మాజీ ఎంపీటీసీ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి :ఎమ్మెల్యే బీఎల్‌ఆర్


మిర్యాలగూడ : లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ : తెలంగాణ ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్‌బాపూజీ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే తిప్పన నివాళి

పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఐల వెంకన్న, జెర్రిపోతుల రాములుగౌడ్, మారం శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం పరితపించిన బాపూజీ : మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 27: తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో ప్రత్యేక పాత్ర పోషించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని హైదరాబాద్‌లో గల బాపూజీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, ధనుంజయనేత, జయప్రకాశ్, రవీందర్, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు గోపి, గంజి రాజేందర్, లక్ష్మీనారయణ, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, కరుణ, మహేశ్, వెంకన్న, వెంకట్‌రెడ్డి, జయపాల్, వెంకటేశ్వర్లు, సురేశ్, విజయారెడ్డి పాల్గొన్నారు.

రసాభాసగా మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పోడియం ఎదుట నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

మిర్యాలగూడటౌన్, సెప్టెంబర్ 27: చాలా కాలం తర్వాత శుక్రవారం జరిగిన మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా ముగిసింది. మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చ జరుగుతున్న సమయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వార్డులకు బడ్జెట్ కేటాయింపులు సరిగా లేవని కౌన్సిలర్లు పోడియం ముందు కూర్చొని నిరసన తెలిపారు. బినామీల పేరుతో తనకు లాభం కలిగేలా చైర్మన్ ఏర్పాటు చేసిన బడ్జెట్‌ను తాము ఆమోదించబోమని 30 మంది కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు. అజండాలో పొందుపర్చిన కార్మికుల జీతభత్యాలు, వీధిదీపాల సమస్యలను ఆమోదిస్తున్నట్లు తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు స్పందించడం లేదని కౌన్సిలర్లు జావిద్, ఇలియాస్, ఎండీ సలీం, ఉదయ్‌భాస్కర్ ప్రస్తావించారు.

ఆమోదం పొందని అజెండా

అనేక అంశాలతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశ అజెండాను రూపొందించి సభలో ప్రస్తావిస్తుండగా అధికార పార్టీ కౌన్సిలర్లు అందులో తప్పులున్నాయని, తాము ఆమోదించమని పేర్కొన్నారు. అజండాకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే వర్గీయులు 20 మంది, ప్రతిపక్ష కౌన్సిలర్లు 8 మంది వాకౌట్ చేశారు. కేదాంతో కోరం లేక సభను వాయిదా వేస్తున్నామని, అజండాపై చర్చించేందుకు మళ్లీ సమావేశం నిర్వహిస్తామని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు.

అయిటిపాములను సందర్శించిన విదేశీయులు

అయిటిపాముల ఎఫ్‌పీఓను సందర్శించిన వివిధ దేశాలకు చెందిన వ్యవసాయ శిక్షణ అధికారులు

కట్టంగూర్, సెప్టెంబర్ 27 : మండలంలోని అయిటిపాముల లోని రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సంస్థను శుక్రవారం ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ఇన్ అగ్రికల్చర్ అండ్ అలైడ్ సెక్టార్స్ ఆధ్వర్యంలో పలు దేశాలకు చెందిన 29 మంది వ్యవసాయ శిక్షణ అధికారులు సందర్శించారు. అనంతరం బ్రాడింగ్ ప్రివ్యూ, డిజిటల్ టాన్స్‌ఫర్మేషన్‌ను ఎఫ్‌పీఓ సలహాదారులు నంద్యాల నర్సింహారెడ్డి, సంస్థ చైర్మన్ చౌగోని సైదమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో కోణం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సాందీప్ కోణం సంస్థ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పలు అంశాలపై డీసీసీబీ పాలక వర్గం తీర్మానం

పాలక వర్గ సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నందికొండ, సెప్టెంబర్ 27 : నందికొండ హిల్‌కాలనీ విజయవిహార్‌లో శుక్రవారం నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) పాలకవర్గ సమావేశాన్ని చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. ఎన్ఎల్ఎం స్కీం కింద గొర్రెలు, కోళ్ల పెంపకం యూనిట్ల ఏర్పాటుకు 50 శాతం సబ్సిడీతో, నేషనల్ హార్టికల్చర్ కింద 30 లక్షలు వరకు 30 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, కొత్త ఐదు బ్యాంకుల ఏర్పాటులకు సమావేశంలో తీర్మానించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3వేల కోట్ల టర్నోవర్‌తో 50 కోట్ల లాభాలు వచ్చేలా డైరెక్టర్లు కృషి చేయాలని చైర్మన్ కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏసీరెడ్డి దయాకర్‌రెడ్డి, బ్యాంక్ సీఈఓ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యాయాత్రలతో విజ్ఞానం పెంపు : బెల్లి యాదయ్య

నకిరేకల్, సెప్టెంబర్ 27 : ప్రజల జీవనస్థితిగతులు, సంస్కృతీ సంప్రదాయాలతో పాటు చరిత్రలో ఆయా ప్రాంతాలకున్న విశిష్టతను తెలుసుకునేందుకు విద్యాయాత్రలు ఉపకరిస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగ హరిత, మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్,శ్రీనివాసచారి, శంకర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నకిరేకల్, సెప్టెంబర్ 27 : నకిరేకల్ పట్టణంలోని వీటీకాలనీకి చెందిన నాగోజు నాగాచారి(35) శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాగాచారి కాంట్రాక్టర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాలతో తన ఇంట్లో రాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపారు.

పోగొట్టుకున్న బ్యాగు బాధితురాలికి అప్పగింత

నీలగిరి, సెప్టెంబర్ 27 : పట్టణంలోని సావర్కర్ నగర్‌కు చెందిన గోగికార్ పద్మావతి ప్రకాశం బజారులో బ్యాంక్‌కు వెళ్తుండగా రోడ్డుపై బ్యాగు పడిపోయింది. అందులో నాలుగు తులాల బంగారు నగలు, రూ.10వేలు ఉన్నాయి. ఇంటికి వెళ్లిన తర్వాత బ్యాగు పోయిన సంగతి గుర్తించిన ఆమె వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ పుటేజీ ఆధారంగా విచారణ ప్రారంభించారు. రోడ్డుపై బ్యాగును గమనించిన సాయి అప్టికల్స్ యజమాని భిక్షాల యాదగిరి దానిని భద్రపర్చి పోలీసులకు అప్పగించారు. నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బ్యాగును అందులో ఉన్న నగలు, డబ్బులను బాధిత మహిళకు అప్పగించారు.

మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 27: శనివారం నిర్వహించే మెగా లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ శ్రీనునాయక్ సూచించారు. సివిల్, క్రిమినల్ కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకొని సమయాన్ని ఆదా చేసుకోవాలని కోరారు.

కూలిన ఎల్-3 ఎత్తిపోతల సంప్ గోడ

తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్న అధికారులు

నిడమనూరు, సెప్టెంబర్ 27 : మండలంలోని ముప్పారం గ్రామ శివారులోని ఎల్-3 ఎత్తిపోతల పథకం సంపు గోడ రెండ్రోజుల క్రితం కూలిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు తోడు పురాతన రాతి కట్టడం కావడంతో గోడ కూలింది. ఈ లిఫ్ట్ ద్వారా నిడమనూరు, ముప్పారం, ఊట్కూరు గ్రామాలతో పాటు అనుముల మండలంలోని చింతగూడెం, పాలెం గ్రామాల పరిధిలోని 4800 ఎకరాలకు సాగునీరు అందుతున్నది. పంప్‌హౌజ్ పక్కన నిర్మించిన రీటెయినింగ్ గోడ కూలిపోవడం, గోడ శిథిలాలు సంపులో పడి పైపుల్లోకి చేరడంతో నీటి పంపింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. నీటిపారుదల శాఖ అధికారులు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. సంపు గోడ స్థానంలో ఇసుక బస్తాలు వేసి నీటిని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఏఈ జగపతి తెలిపారు. వేసవిలో శాశ్వత మరమ్మతులు చేపడతామని వివరించారు.

సాయితేజ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ


సాయితేజ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 27: రెండు రోజుల క్రితం హైదరాబాద్ నగర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పానగల్‌కు చెందిన గుండగోని సాయితేజగౌడ్ కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు. మృతుని తండ్రి గుండగోని రాజుకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంటా సూర మహేశ్, రుద్రాక్ష వెంకన్న, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు గోపి, కంకణాల వెంకట్‌రెడ్డి, రూపాని నరసింహ, వెంకన్న, యాదగిరి ఉన్నారు.

ముగిసిన దసరా గుడి స్థల వివాదం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 27 : నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గత కొంత కాలంగా నెలకొన్న దసరా గుడి స్థల వివాదం ఎట్టకేలకు పరిష్కారమైంది. గతంలో స్థానిక ఆర్టీసీ డిపోను ఆనుకొని దసరా గుడి ఉండేది. ప్రతి దసరాకు గ్రామ పెద్దలు ఆ ప్రాంతంలో కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా దసరా గుడి గద్దెను తొలగించారు. రోడ్డు పనులు పూర్తయ్యాక దానిని నిర్మించాలని అప్పట్లో నిర్ణయించారు. ప్రస్తుతం దసరా పండుగ సమీపిస్తుండడంతో శుక్రవారం గ్రామ పెద్దలు దసరా గుడిగద్దె పనులను ప్రారంభించారు. అయితే సదరు స్థల ఆర్టీసీదని, ఆ ప్రాంతంలో గుడి నిర్మాణం చేపట్టవద్దని ఆర్టీసీ అధికారులు అడ్డుచెప్పడంతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పనులను నిలిపివేయించడంతో గ్రామ పెద్దలు కూడా పోలీసులను ఆశ్రయించారు. వివాదం ముదురుతుండడంతో డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ నాగరాజు నార్కట్‌పల్లికి చేరుకొని ఆర్టీసీ ఆర్ఎం నాగరాజు, సిబ్బంది, గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. పూర్వం నుంచి ఆ ప్రాంతంలో దసరా గుడి ఉందనే విషయాన్ని గ్రామస్తులు అధికారులకు తెలుపగా ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు ఫోన్ ద్వారా ఎండీ సజ్జనార్‌కు వివరించారు. దసరా గుడికి స్థలం ఇచ్చేందుకు ఆర్టీసీ ఎండీ సానుకూలంగా స్పందించడంతో వివాదం సద్దుమణిగింది.

ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడిని కాపాడిన పోలీసులు

నందికొండ, సెప్టెంబర్ 27 : కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడిని శుక్రవారం పోలీసులు కాపాడి అతడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ కొత్త వంతెన పైనుంచి కృష్ణా నదిలోకి దూకి వృద్ధుడు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని వృద్ధుడిని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. అతను హాలియా శాంతినగర్ చెందిన దొడ్డి పాండయ్యగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పాండయ్యకు మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి సంతాపం

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 27: మండలంలోని ఇసుకబావిగూడానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మొల్లాల లక్ష్మారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గ్రామానికి వెళ్లి లక్ష్మారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీసర్పంచ్ గోవిందమ్మ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాములుగౌడ్ ఉన్నారు.

బొక్కమంతలపహాడ్‌లో ఉచిత కంటివైద్యశిబిరం

నిడమనూరు, సెప్టెంబర్ 27 : మండలంలోని బొక్కమంతల పహాడ్ గ్రామంలో మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుడు పుట్టా ప్రభాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శుక్రబారం ఉచిత వై